MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 140 | మంగళవారం 15 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి

### కేంద్ర సహకారంతో ఇండస్ట్రియల్ టౌన్ షిప్ ల నిర్మాణం

### గృహ నిర్మాణ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 15):** రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి 2029 నాటికి సురక్షితమైన, శాశ్వతమైన ఇల్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమాన్ని సంతప్తి స్థాయిలో అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్లను పూర్తి చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గహ నిర్మాణ శాఖపై క్యాంపు కార్యాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్, పీఎం జన్ మన్ సహా వివిధ పథకాల కింద చేపట్టాల్సిన ఇళ్ల నిర్మాణాన్ని వచ్చే నెలలోగా గ్రౌండింగ్ చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 1.5 లక్షల ఇళ్లను పట్టణ ప్రాంతాల్లోనూ నిర్మాణం చేయాలని సీఎం సూచించారు. డిసెంబరు 2026 - మిగతా2లో



## మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని కన్నుమూత



**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 15):** వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేసిన ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) (57) కన్నుమూశారు. విశాఖలో మంగళవారం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆయన రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ పార్టీతో మొదలైంది. 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున విజయం సాధించారు. ఏలూరు నుంచి మూడు సార్లు ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు. 2014లో వైకాపా తరఫున పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2017లో ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2019లో అసెంబ్లీ ఎన్నికల్లో ఏలూరు ఎమ్మెల్యేగా గెలిచారు. కాగా గత ఏడాది ఫిబ్రవరిలో ఆళ్ల నాని తెలుగుదేశం పార్టీలో చేరారు.

## పుట్టపర్తిలో ఘనంగా ముగిసిన 8వ సీనియర్ బేస్ బాల్ ఛాంపియన్ షిప్

### పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి,సెప్టెంబర్,15:** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని రామ్ లక్ష్మణ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 8వ సీనియర్ స్టేట్ లెవల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బేస్ బాల్ ఛాంపియన్ షిప్ (పురుషులు ఒ మహిళలు) పోటీలు అత్యంత అట్టహాసంగా, క్రమశిక్షణతో ముగిశాయి. సెప్టెంబర్ 12 నుండి 14 వరకు నిర్వహించాల్సి ఉన్న ఈ పోటీలకు మొత్తం 44 జట్లు హాజరు కావడంతో, పోటీలను మరో రోజు పొడిగించి 12 నుండి 15వ తేదీ వరకు నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో లీగ్, క్వార్టర్ ఫైనల్ మరియు నాకౌట్ మ్యాచ్‌లను అనుకున్న సమయానికి సక్రమంగా పూర్తి చేశారు. ఈ ముగింపు వేడుకల్లో శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను అభినందించారు. విజేతల వివరాలు పురుషుల విభాగం: ప్రథమ స్థానం: నంద్యాల జిల్లా - మిగతా2లో

## 'సర్వోదయ హౌస్' వద్ద గాంధీజీకి స్పీకర్ అయ్యన్న నివాళి

### దక్షిణాఫ్రికాలో గాంధీజీ మునిమనవడు కుమారుడిని కలిసిన స్పీకర్



**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 15):** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మంగళవారం దక్షిణాఫ్రికాలోని ఇనాండా (దర్బన్)లో ఉన్న చరిత్రాత్మక ఫీనిక్స్ సెటిల్‌మెంట్‌ను సందర్శించి, మహాత్మా గాంధీ, కస్తూర్బాగాంధీల నివాసమైన 'సర్వోదయ హౌస్' వద్ద నివాళులర్పించారు. సత్యాగ్రహం, సర్వోదయ తత్వాలకు పుట్టినిల్లైన ఈ పవిత్ర ప్రదేశంలో గాంధీజీ జాతి వివక్ష, అన్యాయాలకు వ్యతిరేకంగా నడిపిన పోరాటానికి సాక్ష్యమైన 'ఇండియన్ ఒపినియన్' ముద్రణాలయాన్ని ఆయన - మిగతా2లో

# ప్రభుత్వం మొద్దు నిద్ర!

### తినేదెట్ల.. బతికేదెట్ల

### పేద కుటుంబాల్లో జీవనం దుర్భరం

### నిత్యావసర వస్తువుల ధరల మోత





**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 15):** నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కూరగాయలు, బియ్యం, కందిపప్పు, వంటనూనె (పామ్‌ఆయిల్) ధరలు ఆకాశాన్ని అంటడంతో కూలీలు, చిన్న ఉద్యోగులు నిత్యం బడ్జెట్‌ను సమతుల్యం చేసుకోలేక తల్లడిల్లుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూరగాయల ధరలు గత నెలతో పోలిస్తే 15--25 శాతం పెరిగినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. ఉల్లిపాయలు, టమాటా, బంగాళదుంప వంటి నిత్యం వాడే కూరగాయల ధరలు నియంత్రణ లేకుండా పెరుగుతుండటంతో గహిణులు కొనుగోలు పరిమాణాన్ని తగ్గించుకుంటున్నారు. అదే సమయంలో బియ్యం ధర కూడా గత ఏడాదితో పోలిస్తే 7 శాతం పెరిగి కిలోకు రూ.46 దాటింది. కందిపప్పు, ఇతర పప్పుధాన్యాల ధరలు కూడా పెరిగి, ప్రతి కుటుంబంపై నెలవారీ ఖర్చులో అదనపు భారం పడుతోంది. వంటనూనెల విషయానికి వస్తే, పామ్‌ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ ధరలు గత కొన్ని నెలలుగా నిరంతరం పెరుగుతూ వస్తున్నాయి. దీంతో చాలా కుటుంబాలు వంటనూనె వాడకాన్ని తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. "ముందు రోజుకు రెండు వంటలు చేసేవాళ్లం. ఇప్పుడు ఒక్కసారే చేస్తున్నాం. కూరగాయలు, నూనె ధరలు చూసి భయం వేస్తోంది" అని మచిలీపట్నంకు చెందిన గృహిణి జయమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఉల్లిపాయలు కిలోకు రూ. 70 పైమాటే. కందిపప్పు కిలో రూ. 130, పామ్‌ఆయిల్ ప్యాకెట్ రూ. 200. అయితే ప్రభుత్వం ఎలాంటి - మిగతా2లో

# ఆరోగ్యవంతమైన పిల్లలు - సుస్థిర భవిష్యత్తు ప్రభుత్వ ధ్యేయం

## ఐసిడిఎస్ ఉరవకొండ ప్రాజెక్ట్ సిడిపిఓ డాక్టర్ బి ఎన్ శ్రీదేవి

**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 15 :** ఆరోగ్యవంతమైన పిల్లలు సుస్థిర అభివృద్ధి సాధించడమే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోషణ మాసోత్సవాల ధ్యేయమని ఉరవకొండ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి పేర్కొన్నారు.ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో మంగళవారం పోషణ మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు మరియు సమాజంలోని ప్రజలకు పౌష్టికాహారం, ఆరోగ్యం, పోషణ ప్రాముఖ్యతపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉరవకొండ ప్రాజెక్టు సీడీపీఓ డా. బి. ఎన్. శ్రీదేవి మాట్లాడుతూ పోషణ మాసోత్సవాల ప్రధాన ఉద్దేశం ప్రతి కుటుంబంలో పోషకాహారంపై అవగాహన పెంపొందించడం, తల్లులు మరియు పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం అని తెలిపారు.ఆహార వైవిధ్యంలో రోజువారీ ఆహారంలో వివిధ రకాల ఆహార పదార్థాలను చేర్చుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని వివరించారు.తగినంత ప్రోటీన్ ఆహార పదార్థాలైన పప్పులు, శనగలు, పెసలు, గుడ్లు, పాలు, పెరుగు,చిరుధాన్యాలు,ఆకుకూరలు వంటి ప్రోటీన్ సమృద్ధిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం: గర్భిణీలు,బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు వైద్యుల సూచనల మేరకు ఐరన్,కాల్షియం మాత్రలు వినియోగించాలని అవగాహన కల్పించారు.పిల్లల ఆరోగ్యం,చిన్నారుల ఎదుగుదలను




ఎప్పటికప్పుడు తల్లిదండ్రులతోపాటు అంగన్వాడీ సిబ్బంది పరిశీలిస్తూ, వారి ఎత్తు,బరువులను నమోదు చేయడం,పోషకాహార లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.స్థానికంగా లభించే ఆహార పదార్థాలు, కాలానుగుణ పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, చిరుధాన్యాలను ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. ఆహారం తీసుకునే ముందు, వంట చేసే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని తెలిపారు.పోషణ కార్యక్రమాల విజయానికి అంగన్వాడీ సిబ్బంది,తల్లులు,కుటుంబ సభ్యులు, ప్రజలు మరియు అన్ని లైన్ డిపార్ట్మెంట్ల సమన్వయం ఎంతో అవసరమని వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ,అంగన్వాడీ కార్యకర్తలు శ్రీదేవి,ఈశ్వరి,రామంజినమ్మ, గర్భిణీలు,బాలింతలు,మరియు కమ్యూనిటీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనంత జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి,రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలి



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 15 :** అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులందరికీ బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని,కరువు సహాయక చర్యలు చేపట్టి,ఇన్పుట్ సబ్సిడీ,ఇన్సూరెన్స్ వెంటనే ఇవ్వాలని సిపిఎం నాయకులు కోరారు.జిల్లాలో ఎల్ నీనో ప్రభావంతో వర్షాలు లేక అరకొర వర్షానికి సాగుచేసిన కంది,వేరుశనగ పంటలు పూర్తిగా ఎండి పోవడంతో రైతులు పూర్తిగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.మన ప్రాంతంలో హెచ్ ఎల్ సి,హంద్రీనీవా నీరు పారుతున్న రైతులు పెట్టిన పంటలు ఎండిపోతున్న నీరు వాడుకోలేని పరిస్థితి ఉందని,భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు.అక్కడక్కడ బోరు బావుల కింద వేసిన పంట కూడా వేసవికాలం తలపిస్తున్నందువల్ల ఆ పంటలు కూడా పూర్తిగా ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు.కావున రైతులను అన్ని రకాల రుణాలు మాఫీ చేసి ఆదుకోవాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు.పంట పెట్టి నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయలు ఇవ్వాలని, పంట వేయని రైతులకు ఎకరానికి 30,000 ఇవ్వాలని రైతులందరికీ ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ లు ఇవ్వాలని, ఉన్న నీటితోనైనా అందరినీవా ద్వారా చెరువులకు నీరు ఇవ్వాలని కోరారు.అనంతరం తహశీల్దార్ అరుణకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధుసూదన్, ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డ,ప్రాంతీయ కమిటీ సభ్యులు మురళి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డి ఆర్ సి (జిల్లా సమీక్ష సమావేశం) మీటింగ్ నిర్వహించే తీరిక లేదా?

**కరువు వెంటాడుతున్నా కనీసం జిల్లా ఇన్చార్జి మంత్రి సమీక్ష చేయలేరా?**

**ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులుండీ ఏం లాభం?**

**జిల్లా రైతాంగానికి ఆత్మస్థైర్యం ఇచ్చేలా వ్యవసాయ, ఇతర ప్రభుత్వ శాఖలపై కనీసం సమీక్ష చేసే తీరిక మీకు లేదా?**

**ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి**



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 15 :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈసారి తీవ్ర కరువు మూలంగా దారుణ పరిస్థితులు ఉన్నాయని, రైతాంగం పంటలు సాగు చేసే పరిస్థితులు లేవని మరోవైపు పశువులకు పశు గ్రాసం కొరత తీవ్రత అధికమై కబేలాలకు తరలుతున్నాయని ఎమ్మెల్సీ వై శివరామరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఉరవకొండ నియోజకవర్గం కొనకొండ్ల గ్రామంలోని తన కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితులపై కనీసం సమీక్షా సమావేశం నిర్వహించే తీరిక ఈ ప్రభుత్వానికి లేకపోవడం దురదృష్టకరమని, జిల్లా ఇన్చార్జ్ మంత్రి భరత్ రాయలసీమ వాసి అయినప్పటికీ కరువు బారినపడి నలిగిపోతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై కనీసం జిల్లా సమీక్షా సమావేశాన్ని నిర్వహించే తీరిక లేకపోవడం హాస్యాస్పదమని ఎమ్మెల్సీ విమర్శించారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వర్షాలు కురవలేదని, జిల్లా వ్యాప్తంగా భూగర్భజలాలు అడుగంటిపోయాయని, చాలా ప్రాంతాల్లో 40 మీటర్లకు పడిపోయినట్లు చెప్పారు. తాగునీటితో పాటు పశువులకు నీరు, పశుగ్రాసం లభించడం లేదని, ప్రభుత్వం మాత్రం కేవలం ప్రకటనలకే పరిమితం అవుతోందన్నారు. మరోవైపు జిల్లాలో 40 లక్షల వరకు పశుసంపద ఉందని, ఇందులో ఎద్దులు 2 లక్షలు, గేదెలు 1.80 లక్షలు, గొర్రెలు 30 లక్షల వరకు ఉన్నాయని తెలిపారు. ఒక్కో పశువుకు రోజుకు 30 కిలోల వరకు గ్రాసం అవసరం అవుతుందని, కానీ క్షేత్రస్థాయిలో పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా ఉమ్మడి జిల్లాలోని ముగ్గురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం మాత్రం కనీసం ఒక్క సమీక్ష చేసిన పాపాన పోలేదని, జిల్లా రైతాంగానికి ఆత్మస్థైర్యం ఇచ్చేలా వ్యవసాయ, మరియు ఇతర ప్రభుత్వ అనుబంధ శాఖలపై కనీసం సమీక్ష చేసే తీరిక మీకు లేదా? అని ప్రశ్నించారు. ఇప్పటికే రైతుల ఆత్మహత్యలు, వలసలు పెరుగుతున్నాయని తెలిపారు. హెచ్ఎల్సీ, హెచ్ఎన్ఎస్ఎస్ నుంచి నీటి రాక ప్రారంభం అయ్యిందని, మొదటి ప్రాధాన్యతగా తాగునీటి అవసరాల కోసం అని అధికారులు చెబుతున్న నేపథ్యంలో పంటల సాగుకు నీళ్లు ఇవ్వలేకపోతున్నాం కనీసం పరిహారం అందేలా చేస్తాం అని ఎందుకు ధైర్యంగా చెప్పలేకపోతున్నారని ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి ప్రశ్నించారు. వెంటనే డిఆర్సి మీటింగ్ ఏర్పాటు చేసి కరువు బారిన పడిన రైతాంగాన్ని ఆదుకునేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించాలని ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి డిమాండ్ చేశారు.

## శింగనమల కస్తూరిబా గురుకుల పాఠశాలలో నీటి సమస్యకు పరిష్కారం....

**శింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ...**



**అంకుశం న్యూస్, అనంతపురం,సెప్టెంబర్ :15** శింగనమల నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీ బండారు శ్రావణి శ్రీ, కస్తూరిబా గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన సమయంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న నీటి సమస్యను గుర్తించారు. పాఠశాలలో నీటి సమస్య తీవ్రంగా ఉందని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే జిల్లా, మండల అధికారులతో మాట్లాడి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎంపీడీవో, తహసీల్దార్, పంచాయతీ అధికారులు స్థానిక నాయకులు సమస్య పరిష్కారంపై దృష్టి సారించారు. ఈ విషయాన్ని ఎం. సూర్య ప్రకాష్, కే. సురేష్ తదితరులు రైతు జయచంద్ర యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు.విద్యార్థుల నీటి అవసరాన్ని గుర్తించిన రైతు జయచంద్ర యాదవ్, విశాల హృదయంతో నీటి వసతి కోసం అవసరమైన సహకారం అందించారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో పైప్లైన్ ఏర్పాటుకు 60 పైపులు అందించడం జరిగింది.ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,పర్యవేక్షణలో సంపు నిర్మాణం చేపట్టి, మోటార్లను సమకూర్చడంతో కస్తూరిబా గురుకుల పాఠశాలలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఇకపై విద్యార్థులకు నీటి అసౌకర్యం లేకుండా సౌకర్యం కల్పించడంపై స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల తరఫున, గ్రామ ప్రజల తరఫున నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి, ఎంపీడీవో కి, తహసీల్దార్ కి, పంచాయతీ సెక్రటరీ రామ్మోహన్ రెడ్డి కి, సూర్య ప్రకాష్ కి, గురుస్వామి కి, సురేష్ కి కార్యక్రమంలో పాల్గొని నీటి సౌకర్యం కల్పించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా విద్యార్థుల సమస్యను తన సమస్యగా భావించి ఉదారంగా సహకరించిన రైతు బంధువు జయచంద్ర యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగావినాయక చవితి పండుగ



**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ సెప్టెంబర్ 15** వినాయక చవితి పండుగ పర్వదిన సందర్భంగా అన్ని గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలు కు భక్తులు పూజలు చేశారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల జీవితంలోని అన్ని అడ్డంకులు తొలగిపోయి, ప్రజలు చేసే ప్రతి ప్రయత్నం విజయవంతం కావాలని టిడిపి మాజీ జెడ్పిటిసి రామలింగారెడ్డి మాజీ మండల కన్వీనర్ అశోక్ కుమార్, టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ సింగల్ విండో చైర్మన్ కేశన్న వినాయకుడిని వేడుకున్నారు. సోమవారం ఉదయం బుక్కరాయసముద్రం పంచాయతీ నందు పెద్దమ్మ తల్లి దేవాలయం నందు వినాయకుని విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి క్యాటరింగ్ రవికాంత్ రమణ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ గణనాథుడు ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, సుఖశాంతులు ఇవ్వాలన్నారు ప్రతి కుటుంబం ఆనందంగా ఈ పండుగను జరుపు కోవాలన్నారు. ప్రతి కుటుంబ సభ్యులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

గణపతి బప్పా మోరియా! అంటూ భక్తులు నినాదాలు చేశారు. మాజీ టిడిపి మండల కన్వీనర్ అశోక్ కుమార్ సొంత ఇంటిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఇంటి నుంచి స్వామివారిని చెరువు దగ్గరికి తీసుకువచ్చి నిమజ్జనం చేశాను. ఈ కార్యక్రమంలో ఎస్ నారాయణస్వామి బాబయ్య, ఉజ్జినప్ప ప్రధానోపాధ్యాయుడు బండి సుబ్రమణ్యం మల్లేష్ కళ్యాణి సరిత శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రీలిస్ స్కూల్ ఘటన పై కఠిన చర్యలు తీసుకోండి

**కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించిన ప్రజాసంఘాలు కుల సంఘాలు**



**అంకుశం న్యూస్,అనంతపురం,సెప్టెంబర్:15:** ట్రిల్లిస్ ఇంటర్నేషనల్ స్కూల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని స్కూల్ లైసెన్స్ రద్దు చేయాలని జరిగిన సంఘటన పై పూర్తిస్థాయి విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఘటనపై జిల్లా కలెక్టర్ ఆనంద్ కి వినతిపత్రం సమర్పణ.ట్రిల్లిస్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన సంఘటనలో బెస్త కులస్తులకు జరిగిన తీవ్ర అన్యాయంపై సమగ్ర విచారణ జరిపి,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ బెస్త,మత్స్యకార సంఘాల నాయకులు బాధిత కుటుంబ సభ్యులతో కలసి అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు,క్యాడర్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.బెస్త సేవా సంఘం నాయకులు,ఇతర ప్రముఖులు, బెస్త పవన్ కుమార్ – డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ బెస్త కార్పొరేషన్ బెస్త భాస్కర్ బెస్త నాగరాజు –నగర అధ్యక్షుడు, బెస్త సేవా సంఘం సుధ గిరిధర్ అంచెల రామాంజనేయులు బెస్త వెంకటేష్ – జిల్లా అధ్యక్షుడు,జాతీయ మత్స్యకార సంఘం రమణ మత్స్యకార సంక్షేమ సమితి నాయకులు వెంగముని రాజేశ్వరి జశ్వంత్ వ్యాస్ – బెస్త శివకుమార్ సమితిరామాంజనేయులు – బెస్త బాలన్న అశోక్ కుమార్ – సంక్షేమ సమితిచందు,దుర్గా – నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'సర్వోదయ హౌస్' వద్ద గాంధీజీకి స్పీకర్ అయ్యన్న నివాళి

-మొదటిపేజీ తరువాయి



పరిశీలించారు.

శాసనసభ ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ సూర్యదేవరతో కలిసి వచ్చిన స్పీకర్, ఫీనిక్స్ సెటిల్మెంట్ పరిధిలోనే ఉన్న కస్తూర్బాగాంధీ ప్రాథమిక పాఠశాలను కూడా సందర్శించారు. విలువ ఆధారిత విద్య, స్వయంసమద్ధి, సార్వత్రిక సంక్షేమం లక్ష్యాలతో స్థానిక సమాజాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్న ఆ పాఠశాల ప్రయత్నాలను అయ్యన్నపాత్రుడు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఫీనిక్స్ సెటిల్మెంట్ సందర్శన అంటే సత్యాగ్రహ జన్మస్థానానికి చేసిన పవిత్ర యాత్ర లాంటిది. ఈ పుణ్యభూమిలోనే మహాత్మాగాంధీ సత్యం, అహింస ఆయుధాలను రూపొందించి, మానవాళిని మార్చారు. గాంధీ కుటుంబం, స్థానిక సమాజం కస్తూర్బా పాఠశాలను నడుపుతూ, ఈ వారసత్వాన్ని కాపాడుకోవడం భారత్––దక్షిణాఫ్రికా మధ్య ప్రేరణదాయకమైన వారధిగా నిలుస్తోంది" అని అన్నారు. ఫీనిక్స్ సెటిల్మెంట్ పర్యటనలో ఆయనను గాంధీజీ మునిమనవడు, మాజీ పార్లమెంటు సభ్యుడు డా. ఏలాగాంధీ కుమారుడు కిదార్ రామ్గోబిన్ ఉష్ణంగా స్వాగతించారు. ఫీనిక్స్ సెటిల్మెంట్, పీటర్మారిట్జ్బర్గ్ రైల్వే స్టేషన్ పరిరక్షణ ప్రయత్నాలు, గాంధీ ట్రస్ట్ పాత్ర, భారత్––దక్షిణాఫ్రికా మధ్య విద్యా––సాంస్కృతిక బంధాల బలోపేతం అంశాలపై వారి మధ్య సమగ్ర చర్చ జరిగింది. కిదార్ రామ్గోబిన్ స్పీకర్ దండుకు సెటిల్మెంట్లోని కీలక వారసత్వ ప్రదేశాలను చూపించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు కిదార్ రామ్గోబిన్కు పెదన పట్టణానికి చెందిన చేనేత, హస్తముద్రిత కలంకారీ షాలును బహూకరించి, ఏటికోపాక హస్తకళాకతిని స్మారకంగా అందించారు. అనంతరం య్యన్నపాత్రుడు దర్బన్లోని భారత కాన్సులేట్ జనరల్ (ఇండియా హౌస్)ను సందర్శించి, కాన్సుల్ జనరల్ నితిన్ సుభాష్ య్యోలా ఆహ్వానం మేరకు అక్కడ భారతీయ ప్రవాస సమస్యలు, రెండు దేశాల అభివద్ధికి మరింత సహకారం అవసరం అనే అంశాలపై చర్చించారు.

## 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి

-మొదటిపేజీ తరువాయి

నాటికల్లా 2.05 లక్షల ఇళ్లు, 2027 మార్చి నాటికి మరో 2.74 లక్షల ఇళ్లు పూర్తి చేసి గహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. పీఎంఏవై 1.0, పీఎంఏవై 2.0, పీఎం జన్ మన్ పథకాల కింద రాష్ట్రంలో 18.72 లక్షల ఇళ్ల మంజూరు కాగా.. ఇప్పటి వరకూ 13.20 లక్షల ఇళ్లు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. ఏపీ హౌసింగ్ కార్పోరేషన్ పరిధిలో మొత్తం 16.11 లక్షల ఇళ్లకు గానూ ఇప్పటికే 11.31 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి అయిందన్నారు. ఏపీ టిడ్కో పరిధిలో 2.61 లక్షల ఇళ్లకు గానూ 1.88 లక్షల ఇళ్లు పూర్తి అయ్యాయని సీఎంకు వివరించారు. 2027 డిసెంబరు నాటికి 75 వేల కొత్త గహాలను మంజూరు అయ్యేలా చూడటంతో పాటు 1.5 లక్షల ఇళ్లను పైప్ లైన్ లోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు. దీనికి సంబంధించి కేంద్ర గ్రామీణాభివద్ధి, పట్టణాభివద్ధి శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన కేటాయింపులు పొందాలని సీఎం స్పష్టం చేశారు. ఇంటి స్థలాలు లేని కుటుంబాల వాస్తవ డిమాండ్ను గుర్తించేందుకు ఆర్టీజీఎస్ సహా ఆవాస్ ప్లస్, హౌసింగ్, రెవెన్యూ శాఖల నుంచి డేటాను అనుసంధానం చేసుకుని డూప్లికేషన్ లేకుండా అర్హులను గుర్తించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ప్రాథమిక లబ్ధిదారుల జాబితాలను ప్రచురించి అభ్యంతరాలను స్వీకరించి పారదర్శకంగా పరిష్కరించిన అనంతరం తుది జాబితాలను ఖరారు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ఉన్న లే అవుట్లలో నిర్మాణాలు చేపట్టని భూమిని అవసరానికి అనుగుణంగా 2 లేదా 3 సెంట్ల ప్లాట్లుగా పునర్వ్యవస్థీకరించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఖాళీ స్థలాల గుర్తింపు, అర్హులైన లబ్ధిదారులకు మ్యాపింగ్, నిర్మాణం పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సీఎం సూచించారు. కుప్పం నియోజకవర్గంలోనూ సాచురేషన్ విధానంలో గహ నిర్మాణం చేపట్టాలన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సురక్షితమైన, శాశ్వతమైన ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శాఖల మధ్య సమన్వయంతో అందరికీ ఇళ్లు లక్ష్యాన్ని పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. కేంద్ర సహకారంతో వివిధ ప్రాంతాల్లో పారిశ్రామిక టౌన్ షిప్ లను నిర్మించే అంశంపై దష్టి పెట్టాలని ముఖ్యమంత్రి గహ నిర్మాణ శాఖను ఆదేశించారు. రాష్ట్రంలోని శ్రీసిటీ సహా వివిధ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ టౌన్ షిప్ ల ఏర్పాటు ద్వారా ఆర్థిక లావాదేవీలు పెరిగేందుకు ఆస్కారం ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ ఏపీఐఐసీతో సమన్వయం చేసుకుని ఈ టౌన్ షిప్ ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో గహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్ధసారధి, హౌసింగ్ శాఖ, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ప్రభుత్వం మొద్దు నిద్ర!

-మొదటిపేజీ తరువాయి

ధరల నియంత్రణ చర్యలు తీసుకోకపోవడంతో పేదల బతుకు దుర్భరంగా మారింది. రాష్ట్రంలో ఆహార ద్రవ్యోల్బణం (ఫుడ్ ఇన్ఫ్లేషన్) 2025 జూలైతో పోలిస్తే 2026 జూలై నాటికి 9.13 శాతానికి చేరింది. జాతీయ స్థాయిలో కూడా రిటైల్ ఇన్ఫ్లేషన్ ఆగస్టులో 4.82 శాతానికి పెరగగా, ఆహార ధరల పెరుగుదల 5.95 శాతంగా నమోదైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆహార ద్రవ్యోల్బణం 6.13 శాతంగా ఉండటం పేద కుటుంబాలపై మరింత భారం పడుతోందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## పుట్టపర్తిలో ఘనంగా ముగిసిన 8వ సీనియర్ బేస్ బాల్ ఛాంపియన్ షిప్

-మొదటిపేజీ తరువాయి

ద్వితీయ స్థానం: శ్రీకాకుళం జిల్లా

తృతీయ స్థానం: విజయనగరం జిల్లాలిమహిళల విభాగం:లి

ప్రథమ స్థానం: శ్రీకాకుళం జిల్లా

ద్వితీయ స్థానం: నెల్లూరు జిల్లా

తృతీయ స్థానం: పల్నాడు జిల్లా

**క్రీడా కోటా రిజర్వేషన్ పై హర్షం:** క్రీడాకారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని క్రీడా కోటా కింద 3 శాతం రిజర్వేషన్ కల్పించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి బేస్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే, ఈ విద్యా సంవత్సరంలో భారత ప్రభుత్వ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ విభాగం నుండి అనుమతులు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి (ఇూఇూ) కిషోర్ ,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సమకోటి ఆదినారాయణ, డాక్టర్ తిరుపతి ఇంద్ర, గోకుల్ సూపర్ బజార్ అధినేత లోచర్ల విజయ భాస్కర్ రెడ్డి, రామ్ లక్ష్మణ్, టీడీపీ బోయ కన్వీనర్ బోయ రామాంజనేయులు, బిల్డర్ రమేష్, తోట్ల గంగాధర్, రాష్ట్ర బేస్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, సీఈవో మాధవరావు, శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్, వైస్ ప్రెసిడెంట్ రామచంద్రనాయక్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ నాయుడు, వరల్డ్ డిసేబుల్డ్ డెవలప్మెంట్ ట్రస్ట్ సెక్రటరీ అనురాధ, వివిధ జిల్లాల కార్యదర్శులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జీ భైరవ ప్రసాద్.

**అంకుశం న్యూస్,కదిరి, సెప్టెంబర్:15:** కదిరి నియోజక వర్గం తనకల్లు మండలం డి.చెక్కవారి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జీ భైరవ ప్రసాద్,నియోజక వర్గ నాయకులు.జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 2014లో పార్టీ స్థాపించి గత వైసీపీ పార్టీ సృష్టించిన అడ్డంకులను, ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రతిపక్షం ఓటు చీలకూడదని అధికారగర్వంతో విర్రవీగుతున్న జగన్ రెడ్డిని అదఃపాతాళానికి అణచివేస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో 164 స్థానాల్లో గెలిచి ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడటంలో కీలపాత్ర పోషించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని విశ్వాసం నుంచి వికాసం వైపు అడుగులు వేపిస్తూ నేడు దేశం కీర్తించదగిన ప్రజా నాయకుడుగా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పంచాయితీలలో గ్రామాలను అభివృద్ధి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని,ఈ దేశం బాగుండాలి అంటే మొదట గ్రామాలు సుభిక్షంగా ఉండాలని డోలీల మోత నుంచి విముక్తి కల్పించే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు,త్రాగునీరు,విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించడంలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి,అటవీ శాఖ మంత్రిగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు వృద్ధులు,యువకులు ఆలోచన చేసి ఎన్ డి ఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని పవన్ కళ్యాణ్ ఆశించిన గ్రామ స్వరాజ్య అభివృద్ధికి తోడ్పాటు అందించి ఆశీర్వదించాలని,ఇటువంటి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు గ్రామ గ్రామాన జరగాలని,ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన డి.చెక్కవారిపల్లి జనసేన పార్టీ నాయకులకు




,కార్యకర్తలకు,వీరమహిళలకు,సహకరించిన గ్రామ ప్రజలకు పేరు పేరునా కృతజ్ఞతలు భైరవ ప్రసాద్ తెలిపారు.జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ముగిసిన అనంతరం పలువురు పవన్ కళ్యాణ్ ప్రజా పాలనను మెచ్చి పార్టీలో చేశారు వీరికి భైరవ ప్రసాద్ గారు పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానం పలుకుతూ మీ గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భైరవ ప్రసాద్, కె.వి.రమణ,మేకల చెరువు చౌదరి,కొట్టే అశ్వర్థ,పలవర శ్రీనివాసులు ,అమర్ కార్తికేయ,పాతర్లపల్లి శ్రీనివాసులు,ఫయాజ్,రామ్మోహన్,నవీన్, కాయల చలపతి,లక్ష్మణ కుటాల,ఇర్ఫాన్ ,బక్కసం నవీన్, ఈటీ లోకేష్ , కాకర్ల రామచంద్ర , అంజిబాబు,ఖాసీం,రఘునాథ్ మరియు మండల నాయకులు ,నియోజక వర్గ నాయకులు పెద్దలు,మహిళలు, యువకులు పెద్దయెత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఈనెల 22న రాప్తాడులో ఎన్‌టీఆర్, పరిటాల రవీంద్ర విగ్రహాల ఆవిష్కరణ

**-ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేష్**

**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 15** టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత ఎన్.టి.రామారావు, ప్రజా నాయకుడు దివంగత పరిటాల రవీంద్రల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఈనెల 22న రాప్తాడులో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత సోదరుడు, టిడిపి మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి తెలిపారు. మంగళవారం స్థానిక స్థూపం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన ధర్మవరపు మురళి మాట్లాడుతూ... "తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి, అభివృద్ధికి ప్రతీకలైన ఎన్టీఆర్, పరిటాల రవీంద్రల విగ్రహాలను ఒకే వేదికపై ఆవిష్కరించుకోవడం మన రాప్తాడు ప్రజలందరికీ గర్వకారణమన్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టానికి రాష్ట్ర ఐటీ, సమాచార సాంకేతిక శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని అన్నారు. ఇప్పటికే స్థూపంపై విగ్రహాల అమరిక పనులు పూర్తయ్యాయన్నారు. మంత్రి లోకేష్ రాక సందర్భంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా, క్రమశిక్షణతో ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు. ఈ విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని దిగ్విజయం చేసేందుకు రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, టీడీపీ అభిమానులు మరియు



ప్రజలు స్వచ్ఛందంగా, పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, ప్రధాన కార్యదర్శులు పంపు కొండప్ప, దగ్గుపాటి శీనా, సొసైటీ చైర్మన్ మరూరు గోపాల్, స్థూపం నిర్మాణదాత సాకే జయరాముడు, గుజ్జల నారాయణస్వామి, బోయ వెంకటరాముడు, గంగలకుంట కృష్ణ, సి.గంగాధర్, తెలుగు యువత రాజశేఖర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంట రుణాలను రద్దు చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలి

**ఏఐవైఎఫ్ ఆర్గైజింగ్ కార్యదర్శి కావలి కోటేష్ డిమాండ్....**

**అంకుశం న్యూస్, రాయదుర్గం, సెప్టెంబర్ : 15** రాయదుర్గం మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి. ఎండిపోయిన పంటలకు తక్షణమే పంట నష్టపరిహారం అంచనా వేసి, ఎకరాకు రూ.40,000/- ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలి.రైతుల పంట రుణాలను రద్దు చేసి, కొత్త రుణాలు మంజూరు చేయాలి. వ్యవసాయానికి 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ను పగటిపూటే సక్రమంగా అందించాలి.పశువులకు గ్రాసం, తాగునీటి కొరత లేకుండా చూడాలి.వర్షాలు లేక ఎండిపోయిన వర్షాధార పంటలు, నీరు ఇంకిపోయి బోరు బావుల కింద ఎండుతున్న పంటలు దిక్కుతోచని పరిస్థితుల్లో అన్నదాతలు. వర్షాభావంతో ఖరీఫ్ పంటలకు తీవ్ర దెబ్బ, నష్టపోతున్న రైతులను పట్టించుకోని ప్రభుత్వం. సరైన సమయంలో పంటలకు సక్రమంగా విద్యుత్ అందడం లేదు. "మెయిన్ సప్లై పోయింది" అని చెప్పడం అధికారులకు పరిపాటిగా మారిపోయింది. రాయదుర్గం మండలం ఉడేగోళం, బొమ్మక్కపల్లి, వడ్రహొన్నూరు, మారంపల్లి, ఆవులదట్ల, గుమ్మఘట్ట, హీరేహాళ్ మండలాల్లో తీవ్రంగా పంటలు ఎండిపోయాయి. ఈరోజు కొన్ని ప్రాంతాల్లో పంటల పరిశీలన చేపట్టిన సిపిఐ, ఏపీ రైతు సంఘం, ఏఐవైఎఫ్ నాయకులు పరిస్థితిని సమీక్షించారు.



ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి మాట్లాడుతూ,రాయదుర్గం నియోజకవ ర్గంలో 47,182 హెక్టార్లలో ఖరీఫ్ సీజన్లో వేరుశనగ, కంది, మిరప, ఆముదం, పత్తి, మొక్కజొన్న, కొర్ర తదితర పంటలు సాగయ్యాయి. వర్షాభావం కారణంగా మరో 57,357 హెక్టార్ల భూమి బీడుగా దర్శనమిస్తోంది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కావలి కోట్రేష్, సిపిఐ రైతు సంఘం ఏఐవైఎఫ్ నాయకులు కృష్ణ, దినకర్, వివేక్, సుదర్శన్ రెడ్డి, ఇంద్రసేన, స్వామి,జశ్వంత్ పాల్గొన్నారు.

# మడకశిర పట్టణంలో ఆర్డిటి బాలుర క్రికెట్ సెలక్షన్స్ సెప్టెంబర్ 16 న ప్రారంభం.....

**ఆసక్తి గల చిన్నారులు యువ క్రికెటర్లు పాల్గొనండి.**

**అంకుశం న్యూస్, మడకశిర,సెప్టెంబర్ :15** శ్రీ సత్య సాయి జిల్లాజిల్లాలోని మడకశిరపట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ మైదానం నందు బాలుర యువ క్రికెట్ సెలక్షన్స్ సెప్టెంబర్ 16తారీఖున ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది. బాలుర క్రికెట్అండర్ 15 అండర్ 18 రెండు గ్రూపులుగా సెలక్షన్లు జరుగును. రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆర్డిటి ఆధ్వర్యంలో ఉమ్మడి శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రతిభ ఉన్న గ్రామీణ మహిళా క్రికెటర్లను గుర్తించే కార్యక్రమం తీసుకోవడం జరిగింది ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ పేరుతో జిల్లా వ్యాప్తంగా చిన్నారులు బాలుర క్రికెట్ సెలక్షన్లు నిర్వహించడం జరుగుతున్నది. ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి సెలక్షన్ కమిటీ సభ్యులు యుగంధర్ ప్రవీణ్ కోఆర్డినేటర్ గ్రాస్ రూట్ లెవెల్ ఆర్డిటి ప్రతినిధి వెంకటేష యోగానంద్ విజయ్ రాజు తదితరులు పాల్గొని వారిపర్యవేక్షణలో జరుగుతుంది. మడకశిర నియోజకవర్గంలో ని చుట్టుపక్కల ప్రాంతాల్లో చిన్నారులు బాలుర క్రికెట్ పట్ల ఆసక్తి ఉన్నటువంటి వాళ్లు స్కూళ్లు కాలేజీలు ఇతర సంస్థల్లో ఆడుతున్న యువ బాలుర క్రికెటర్లందరూ ఈ ఎంపికలో పాల్గొనవచ్చును 15 సంవత్సరాల లోపు ఉన్న యువ క్రికెటర్లు 18 సంవత్సరాలు లోపు ఉన్న యువ క్రికెటర్లు ఈ ఎంపికలో పాల్గొనవచ్చును ఎంపికలో పాల్గొనాలని ఆసక్తి గలవారు వైట్ డ్రెస్సు షూస్ యూనిఫామ్ తో తప్పకుండా రావాలి సొంత క్రికెట్ కిట్టు తో హాజరు కావలసి ఉంటుంది. ఆసక్తి గల వారు సెలక్షన్లు జరిగే ప్రాంతంలో నేరుగా మైదానంకు వచ్చి పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకొనవచ్చని స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ తెలిపారు.




# పండగ పూటా.. దుర్వాసన కష్టాలు!

**తరిమెలలో అస్తవ్యస్తంగా సైడ్ కాలువలు**

**సింగనమల అంకుశం న్యూస్ సెప్టెంబర్ 15** మండలంలోని తరిమెల గ్రామంలో సైడ్ కాలువలు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలువల్లో మురుగునీరు నిలిచిపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. ముఖ్యంగా పండగ రోజు కూడా ఇదే పరిస్థితి నెలకొనడంతో గ్రామస్థులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. దోమలు, ఈగలు విజృంభించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.కాలువల నిర్వహణపై సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కాలువలో మురుగు తొలగించాలని పంచాయతీ కార్యదర్శి కి ఎన్ని సార్లు విన్నవించిన స్పందించలేదని గ్రామస్తులు వాపోతున్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# వైభవంగా నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత .....



**అంకుశం న్యూస్, రామగిరి, సెప్టెంబర్ : 15** వెంకటాపురం గ్రామంలో వినాయక చవితి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. స్థానిక యువత, ప్రజలతో కలిసి ఆమె గ్రామంలోని వినాయకమండపాలలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, వేద పండితులు సునీతమ్మకు తీర్థప్రసాదాలు అందించి, ఆశీర్వచనాలు అందజేశారు. ముందుంగా ఆమె ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. విఘ్నేశ్వరుని కృపతో నియోజకవర్గ ప్రజలందరికీ, ముఖ్యంగా రైతులు పాడి పంటలు, సుఖసంతోషాలతో ఉండాలని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత ఆకాంక్షించారు.



# టిడిపి సీనియర్ నాయకులు సతీమణి మృతి

**శింగనమల అంకుశం న్యూస్ సెప్టెంబర్ 15** మండల పరిధిలోని పెద్ద జలాలపురం గ్రామం లో టీడీపీ సీనియర్ నాయకులు జోగే రాజప్ప యాదవ్ సతీమణి అనారోగ్యం తో మృతి చెందింది. వారి పార్థివ దేహానికి పూలమాల వేసి శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులు దాసరి గంగాధర్,అనంతపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి కాయల అనిల్ కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు ఉల్లికంటిపల్లి చలమయ్య యాదవ్,శింగనమల నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బెస్త నారాయణ స్వామి,గుమ్మేపల్లి రంగస్వామి,టిడిపి సీనియర్ నాయకులు వెంకట తధితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నివాసంలో కుటుంబ సభ్యులతో వినాయక చవితి వేడుకలు ...



**అంకుశం న్యూస్, అనంతపురం, సెప్టెంబర్ : 15** అనంతపురంలోని నివాసంలో వినాయక చవితిని పురస్కరించుకొని కుటుంబ సభ్యులతో కలిసి గణపతి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ. ఆ విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరి పై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలు తొలగి సుఖసంతోషాలు, శాంతి, శ్రేయస్సు, విజయాలు కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు.సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలని, రైతుల జీవితాల్లో ఆనందం, అభివృద్ధి వెల్లివిరియాలని ఆ గణనాథుడిని వేడుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన. సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ.

# ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత

**-తహశీల్దార్ ఎస్.బి.చెన్నకేశవులు**

**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 15** ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తహశీల్దార్ ఎస్.బి.చెన్నకేశవులు తెలిపారు. మంగళవారం రాప్తాడు తహశీల్దార్ కార్యాలయంలో అయన విలేకరుల సమావేశం నిర్వహించారు. మండల వ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారం, శాఖాపరమైన పురోగతి వివరాలను ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. గత 30 రోజుల్లో మండల ప్రజల నుంచి మొత్తం 26 అర్జీలు నమోదుకాగా అత్యధికంగా భూ సంబంధిత సమస్యలు, పట్టాదారు పాస్‌బుక్కులు, మ్యూటేషన్, సర్వే మరియు సర్టిఫికెట్లకు సంబంధించి 23 అర్జీలు రాగా, పింఛన్లు మరియు ఇతర సమస్యలపై మూడు అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ అర్జీలపై క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియ కొనసాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ నిర్దేశిత గడువులోగా న్యాయం జరిగేలా చర్యలు వేగవంతం చేశామని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పూర్తి పారదర్శకతతో పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.



# ఎన్నికల ప్రశీలకులు ని మర్యాదపూర్వకంగా కలిసిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే

**అంకుశం న్యూస్,అనంతపురం సెప్టెంబర్:15:** అనంతపురం నగరానికి విచ్చేసిన మాజీ మంత్రి,అనంతపురం పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకుడు ఏరాసు ప్రతాప్ రెడ్డిని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ క్యాంప్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ఏరాసు ప్రతాప్ రెడ్డి తో ప్రస్తుతం అనంతపురంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు.



# వినాయకుని సన్నిధిలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్





**అంకుశం న్యూస్అనంతపురం,సెప్టెంబర్ 15:** అనంతపురం జిల్లా లోని అనంతపురం నగరంలోపవిత్ర వినాయక చతుర్థి పండుగ సందర్భంగా అనంతపురంలోని కృష్ణ కళా మందిరం ప్రాంగణం లో అనంత రెవెన్యూ ఉద్యోగుల గణపతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలఉత్సవాలకు ముఖ్య అతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్, డిఆర్ఓ మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామకృష్ణారెడ్డి హాజరై మండపం వినాయకుడిని సోమవారం ఉదయం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా తొలుత వేద పండితులు సాంప్రదాయ రీతిలో అతిథులకు ఘన స్వాగతం పలికి ఆశీర్వాదాలు అందించారు. అనంతరం జరిగిన ప్రత్యేక వేడుకల పూజా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి మనిషి ఆధ్యాత్మిక భక్తి భావా లు అలవర్చు కోవాలన్నారు. ఈ వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతో షాలతో ఆయురా రోగ్యాల తో సిరిసంపదలతో సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షిస్తూ వినాయక చతుర్థి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించి, విజయాల చేకూర్చే విఘ్నేశ్వరుడు ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి శ్రేయస్సు నింపాలని దేశం ,రాష్ట్రం, మన అనంతపురం జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, రైతన్నలకు అన్ని విధాల మేలు జరగాలని, దేశ ప్రగతిలో మన రాష్ట్రం అగ్రగామిగా నిలవాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ కోరుకున్నారు. గత నాలుగు సంవత్సరాల కాలంగా రెవెన్యూ ఉద్యోగులు ఈ వేడుకలు నిర్వహించు కోవడం ఎంతో సంతోష కరమైనదన్నారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు జాయింట్ కలెక్టర్ కు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మహబూబ్ బాషా , తాసిల్దార్ లో ఉదయ్ కుమార్ మోహన్ కుమార్ బ్రహ్మయ్య, ఎ. పి.రెవెన్యూ సర్వీస్ సంఘం అధ్యక్షులు ఆర్ .ఎన్. దివాకర్ రావు , రెవెన్యూ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సంఘం నాయకులు సంజీవరెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, రెవెన్యూ క్రెడిట్ సొసైటీ సంజీవ రాయుడు, పునీత్ బాబు నారాయణస్వామి, ముక్తి యర్ ,భరత్ కుమార్, పలువురు రెవెన్యూ ఉద్యోగులు, వేద పండితులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దేవాలయాల దొంగలు అరెస్ట్






**రూ. 40 లక్షల విలువ చేసే 21 కిలోల వెండి ఆభరణాలు, కరిగించిన వెండి ముద్దలు, ద్విచక్ర వాహనం స్వాధీనం...**

**ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాల్లోని దేవాలయాలే టార్గెట్ ...**

**దేవతా విగ్రహాలకు ధరింపజేసిన ఆభరణాలు, ప్రతిమలను సులువుగా ఎత్తుకెళ్లిన వైనంలి**

**కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ పోలీసుల చాకచక్యం, అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు, తదితర వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 15** దేవాలయాలను లక్ష్యంగా చేసుకుని భక్తుల మనోభావాలతో చెలగాటమాడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఆటను అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ పోలీసులు చాకచక్యంగా కట్టించారు. ముఖాలకు మాస్కులు, చేతులకు గ్లౌజులు ధరించి... సీసీ కెమెరాలపై రంగులు స్ప్రే చేస్తూ పవిత్ర ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్రాష్ట్ర నేరస్థులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 40 లక్షల విలువ చేసే 21 కిలోల వెండి ఆభరణాలు, కరిగించిన వెండి ముద్దలు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లిజిల్లా ఎస్పీ పి. జగదీష్, తెలిపారు అంతర్రాష్ట్ర దొంగల ముఠా వివరాలు కేసు వివరాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూఅరెస్టయిన నిందితుల వివరాలులి :

కురపాటి సాయి కుమార్లి కనుముక్కల చాంద్ బాషాలిగుండప్పగారి సూదం ఉన్నారని వివరించారులి

అరెస్టయిన ఈ ముఠాలో కురపాటి సాయికుమార్ , కనుముక్కల చాంద్ బాషాలు ఇద్దరూ మంచి స్నేహితులు. వృత్తిరీత్యా సాయికుమార్ వాహనాల సర్వీసింగ్ సెంటర్ లో పని చేసేవాడు. చాంద్ బాషా టైల్స్ పరిచే కూలీ పనులకు వెళ్లేవాడు. ఈ ఇద్దరికి కూలీ పనుల వల్ల వచ్చే ఆదాయం వీరికున్న వ్యసనాలకు సరిపోయేవి కాదు. సులువుగా సంపాదించాలని భావించి దేవాలయాలను టార్గెట్ చేసుకున్నారు. గత ఏడాది కాలంలో ఈ ఇద్దరూ కలిసి ఇదివరకే చెరో ఆరు కేసులు... గుండప్పగారి సూదం జతయ్యాక తాజాగా ముగ్గురు కలసి ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాల్లోని దేవాలయాలలో 9 దొంగతనాలకు (కేసులు) పాల్పడ్డారు.

తాళం వేసిన దేవాలయాలను టార్గెట్ చేసుకుంటారు. ఎవరూ లేని సమయాన్ని ఎంచుకుని చోరీలు చేస్తారు. ?నేరానికి పాల్పడే ముందు ఆధారాలు దొరక్కుండా ముఖాలకు మాస్కులు, చేతులకు గ్లౌజులు వేసుకునేవారు. సీసీ కెమెరాల్లో దృశ్యాలు పడకుండా స్ప్రేయర్ ద్వారా లెన్స్‌ను బ్లర్ చేయడం, లేదా ఏకంగా డీవీఆర్ (ఙఎ=)లనే ఎత్తుకెళ్లడం వీరి నేరశైలి. దేవతా విగ్రహాలకు అలంకరించిన వెండి ఆభరణాలు, ప్రతిమలను సులువుగా ఎత్తుకెళ్లి కరిగించి విక్రయించేవారు. అని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు

కంబదూరు పరిధిలోని రాంపురం మారెమ్మ ఆలయంలో సీసీ కెమెరాలు ధ్వంసం చేసి చోరీకి పాల్పడిన ఘటనపై (జతీ.చీశీ.83/2026 బ/o 331(4), 305 దీచీూ) కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. పక్కా సమాచారంతో ఈ ముఠాను అదుపులోకి తీసుకుని విచారించగా పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి.

?ప్రస్తుతం కంబదూరు, బ్రహ్మసముద్రం, శెట్టూరు, పామిడి, బుక్కరాయసముద్రం, రామగిరి నసనకోట ముత్యాలమ్మ ఆలయం, రొద్దంలతో పాటు కర్ణాటకలోని తుమకూరు జిల్లా కొరటగెరె, క్యాసనంద్ర పరిధుల్లో జరిగిన 9 చోరీ కేసులను కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు ఛేదించారు. ఈ ముఠాలోని కురపాటి సాయికుమార్, కనుముక్కల చాంద్ బాషాలపై గతంలో జరిగిన సింగనమల పరిధిలో– 2 కేసులు, నార్పల, అనంతపురం రూరల్, గార్లదిన్నె, బీకేఎస్ పరిధుల్లో ఒక్కో కేసు చొప్పున మొత్తం 6 పాత కేసులు ఉన్నాయి. మూడవ నిందితుడైన గుండప్పగారి సూదంపైన కూడా బాడిలీ అఫెన్స్ , తదితర పాత కేసులున్నాయి.

అరెస్ట్ ఇలాలి : దేవాలయాల దొంగలపై ప్రత్యేక నిఘా ఉంచామని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు పర్యవేక్షణలో కళ్యాణదుర్గం రూరల్ సి.ఐ నీలకంఠ, కంబదూరు ఎస్సై లోకేష్ , ఏఎస్సై గంగాధర్ , కానిస్టేబుళ్లు ఖాజా, మహేష్, ప్రసాద్ , మోహన్ కృష్ణ, రామానాయుడు, హరీష్ లు ప్రత్యేక బృందంగా ఏర్పడి పక్కా సమాచారంతో ఈరోజు కంబదూరు చెక్ పోస్ట్ ఈ ముగ్గర్ని అరెస్ట్ చేశారు. "దేవాలయాల భద్రతకు, ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు భంగం కలిగిస్తే ఎంతటి ముఠాలైనా చట్టం ముందు తలవంచాల్సిందే. పవిత్ర స్థలాల్లో చోరీలను సహించేది లేదు" అని లిఎస్పీ జగదీష్ లి స్పష్టం చేశారు. చాకచక్యంగా వ్యవహరించి కేసును ఛేదించిన కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ పోలీసు అధికారులను, సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ అభినందించారు.

# ఫల, పుష్ప ప్రదర్శన, మీడియా సెంటర్‌ను ప్రారంభించిన టీటీడీ చైర్మన్





**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 15** టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు మంగళవారం తిరుమలలో కల్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఫల, పుష్ప, ఫోటో, గార్డెన్, అటవీ, ఎస్వీఐటీఎస్ఏ, ఆయుర్వేద తదితర ప్రదర్శనలతో పాటు రామ్ భగీచా–2లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా సెంటర్‌లో చైర్మన్ మాట్లాడుతూ, తిరుమలలో తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే లక్షలాది మంది భక్తుల కోసం టీటీడీ చేసిన విస్తృత ఏర్పాట్లను, బ్రహ్మోత్సవాల వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు తెలియజేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని కోరారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మీడియా ప్రతినిధులు విస్తృతంగా వార్తా కథనాలు అందించేందుకు వీలుగా మీడియా సెంటర్‌లో వైఫై, కంప్యూటర్లు, ప్రింటర్లు, బ్యాండ్‌విడ్త్ తదితర అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మీడియా ఈ సౌకర్యాలను వినియోగించుకుని తిరుమల బ్రహ్మోత్సవాల వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలని కోరారు. కల్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసిన వివిధ ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని చైర్మన్ తెలిపారు. ముఖ్యంగా తిరుమలలో గతంలో ఉన్న పరిస్థితులు, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను అరుదైన ఛాయాచిత్రాల ద్వారా తెలియజేసే "నాడు––నేడు" ఫోటో ప్రదర్శన ఎంతో ప్రత్యేకంగా ఉందన్నారు. తిరుమలలో కాలక్రమేణా జరిగిన అభివృద్ధి, మార్పులను ఈ ఫోటోలు చక్కగా ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. భక్తులు ఈ ప్రదర్శనను తప్పక సందర్శించి తిరుమల చరిత్ర, వైభవం, అభివృద్ధిని తెలుసుకోవాలని చైర్మన్ కోరారు. ఈ ప్రదర్శన భక్తులకు ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక, చారిత్రక అనుభూతిని అందిస్తుందని అన్నారు. గార్డెన్, అటవీ, శ్రీ వేంకటేశ్వర శిల్ప కళాశాల, ఆయుర్వేద తదితర విభాగాలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయని చైర్మన్ అభినందించారు. వివిధ అంశాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ప్రదర్శనలు తిరుమలకు వచ్చే భక్తులకు విజ్ఞానంతో పాటు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తున్నాయని తెలిపారు. శ్రీ వేంకటేశ్వరస్వామివారి అనుగ్రహంతో భక్తులందరూ వార్షిక బ్రహ్మోత్సవాలను ఆనందంగా తిలకించాలని చైర్మన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ, సీపీఆర్వో డాక్టర్ టి. రవి తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయ నూతన టెర్మినల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఎంపీ వల్లభనేని బాలశౌరికి ఆకుల శ్రీనివాస్ వినతి



**అంకుశం న్యూస్ విజయవాడ సెప్టెంబర్ 15:** గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో నిర్మాణంలో ఉన్న నూతన టెర్మినల్ బిల్డింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని గన్నవరం ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ చైర్మన్, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరిని సీనియర్ రాజకీయ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త ఆకుల శ్రీనివాస్ కోరారు. మంగళవారం విజయవాడలో బాలశౌరిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు ఒక వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ విజయవాడ, అమరావతి పరిసర ప్రాంతాల ప్రజలకు, వ్యాపారవేత్తలకు, విదేశీ ప్రయాణికులకు గన్నవరం విమానాశ్రయం అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. నూతన టెర్మినల్ అందుబాటులోకి వస్తే ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి వసతులు లభిస్తాయని, విమాన సర్వీసుల సంఖ్య కూడా పెరుగుతుందని ఆయన ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, నిధుల విడుదలకు మరియు పనుల వేగవంతానికి చొరవ చూపాలని ఎంపీ బాలశౌరిని శ్రీనివాస్ అభ్యర్థించారు. 470 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ ను ఈ ఏడాది నవంబర్ లోపు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అభ్యర్థించారు. ఈ టెర్మినల్ త్వరగా అందుబాటులోకి వస్తే విదేశాలకు మరిన్ని విమాన సర్వీసులు ప్రారంభమై ఇక్కడి వ్యాపార, ఐటీ రంగాలకు, ప్రవాస ఆంధ్రులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని వివరించారు. దీనిపై ఎంపీ బాలశౌరి సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన టెర్మినల్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు నర్సింగ్ విద్యార్థులు మృతి



**బుక్కరాయ సముద్రం అంకుశం న్యూస్ సెప్టెంబర్ 15** మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు నర్సింగ్ విద్యార్థినిలు మృతి చెందారు. సింగనమల మండలం సలకం చెరువు గ్రామానికి వెళ్లి తిరిగి తెల్లవారుజామున వస్తున్నప్పుడు ఈ ఘటన జరిగిందని స్థానికులు పేర్కొన్నారు..ఇద్దరు యువకులు గాయాలతో బయటపడ్డారు. అనంతపురం హాస్టల్లో ఉంటున్న నర్సింగ్ విద్యార్థులు నవనీత, హరితను... కుమార్, శ్రీధర్ రెడ్డి ఇద్దరు ట్రాప్ చేసి అర్ధరాత్రి ఎక్కడికో తీసుకెళ్లి యాక్సిడెంట్ రూపంలో చంపేశారని ఇద్దరి యువతుల తల్లి తండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువ కులిద్దరిని కఠినంగా శిక్షించాలని తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించారు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ధర్మవరంలో గంధం వినాయకుడు



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 15** ధర్మవరం శివానగర్ లో గల వై యస్ ఎల్ ఎంటర్‌ప్రైజెస్ మిత్రబృందం ఆధ్వర్యంలో 1,116 కిలోల భారీ గంధం గణపతిని కొలువుదీర్చారు. స్వర్గీయ ఎర్రజోడు శ్రీనివాస్, లక్ష్మీదేవి గార్ల స్మరణార్థం 2016లో కేవలం 1 కిలోతో ప్రారంభమైన ఈ ప్రస్థానం, నేడు 1,116 కేజీలకు చేరింది. తిరుపతి, శ్రీశైలం సహా 10 పుణ్యక్షేత్రాల చందనంతో మిత్రులంతా స్వహస్తాలతో ఈ మూర్తిని తీర్చిదిద్దారు. గణపతితో పాటు లక్ష్మీ, సరస్వతీ దేవులను ప్రతిష్ఠించి, టెన్త్ క్లాస్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా పెన్నుల పూజ నిర్వహించి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. మండపం వద్దే గులాబీ నీటితో నిమజ్జనం చేసి, ఆ గంధాన్ని భక్తులకు ఏడాది పొడవునా ప్రసాదంగా అందించనున్నారు. ముఖ్యంగా మంగళవారం రాత్రి గంధం వినాయకుడి వద్ద తోలుబొమ్మల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు ఎర్రజోడు లోకేష్, ఎర్రజోడు చంద్ర తెలిపారు. కావునా పట్టణ ప్రజలందరూ కూడా గంధం వినాయకుని దర్శించుకుని, తోలుబొమ్మల కార్యక్రమాన్ని వీక్షించాలని కోరారు.